



జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు, ఎంపీ శ్రీధర్



నిరంతర అభివృద్ధి

గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్



- మిచౌంగ్ తుఫాన్ పరిహారం చెల్లించాం
- పాల సేకరణలో రాష్ట్రంలో ఐదో స్థానం
- వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఫస్ట్..

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

వివిధ రంగాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో నిలిపేందుకు నిరంతర కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ తెలిపారు. వివిధ శాఖల్లో పురోగతి సాధించేందుకు మరింతగా కష్టపడుతూ అనుకున్న లక్ష్యాలకు చేరువ కావాలన్నారు. 75 భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. రైతు సంక్షేమంలో భాగంగా వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో లక్షా 98 వేల రైతు కుటుంబాలకు 197 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేశాం. గత డిసెంబరులో సంభవించిన మిచౌంగ్ తుఫాన్ వల్ల కురిసిన అధిక వర్షాల కారణంగా మొలక దశలో నష్టపోయిన మినుము, పెసర, వరి పంటలకు సుమారు 1500 క్వింటాళ్ల విత్తనాలను కోటి 20 లక్షల రాయితీతో అందించాం. దాంతోపాటు 82 వేల 857 మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేశాం. ఈ ఏడాది 60 వేల 390 మంది కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కు పత్రాలను అందించి 34 వేల 168 మంది రైతులకు 134 కోట్ల రూపాయలు రుణంగా అందించాం. వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా 3 వేల 622 రైతులకు 2 కోట్ల 41 లక్షల రూపాయలు ఇచ్చాం. ప్రత్యేకించి జల వనరుల శాఖ ద్వారా 2 లక్షల 24 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నాం. ఈ ఏడాది కాల్వలు, డ్రెయిన్లలో పూడిక తొలగింపు పనులు సుమారు 4.5 కోట్ల రూపాయలతో చేపట్టాం. పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ పనులు 93 శాతం పూర్తి చేయడమే కాకుండా కృష్ణా డెల్టా ఆయకట్టు సంరక్షణకు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 412 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణానదికి మళ్లించాం. తాడిపూడి ఎత్తిపోతల ప్రధాన పంప్ హౌస్ పనులు పూర్తి చేసుకుని లక్షా 58 వేల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించాం. ఈ ఏడాది చేపలు, రొయ్యల ఉత్పత్తికి గాను 8 లక్షల 60 వేల టన్నులు లక్ష్యం కాగా డిసెంబరు నెలాఖరు వరకు 16 లక్షల 56 వేల టన్నుల ప్రగతి సాధించాం. అమూల్ డెయిరీ ద్వారా రోజుకు 18 వేల లీటర్ల పాల సేకరణ చేయడం ద్వారా రాష్ట్రంలో మన జిల్లా ఐదో స్థానం పొందడం హర్షనీయం. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల కింద రూ.263 కోట్లతో రోడ్లు నిర్మించాం. ప్రభుత్వ విభాగాలన్నింటిలోనూ తగినంత పురోగతి సాధించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ ప్రయత్నిస్తున్నారు. పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా 19 కోట్ల వ్యయం తో 227 పనులు చేపట్టాం. జిల్లాలో 475 గ్రామ పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించాం. ఈ అంశం లో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచింది'..అంటూ ఆయన పేర్కొన్నారు. తొలుత జెండావిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జేసీ లావణ్యవేణి, ఎస్పీ మేరీ ప్రశాంతి, జిల్లా జడ్జి సి.పురుషోత్తమ కుమార్, ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, ఎంపీ కోటగిరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రసంగంలో హైలెట్స్

- జిల్లా కేంద్రం ఏలూరులో 120 మెడికల్ సీట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల
- అత్యున్నత వైద్య సేవలకు అనువుగా రూ.500 కోట్లతో ప్రభుత్వాసుపత్రి ఆధునికీకరణ పనులు
- నూజివీడు మామిడి రైతు సంక్షేమం కోసం 270 కోట్ల అంచనాతో పల్ప్ యూనిట్ స్థాపించే ప్రక్రియ
- ఏలూరులో వరద ముంపునకు గురికాకుండా తమ్మిలేరు కాల్వ పరిరక్షణ గోడల నిర్మాణానికి రూ.78 కోట్లు
- తమ్మిలేరు ప్రాజెక్టు మోడరైజేషన్‌కు రూ.16 కోట్ల వ్యయంతో పనుల పురోగతి
- బలివే గ్రామం వద్ద 18 కోట్ల రూపాయలతో తమ్మిలేరుపై చెక్‌డ్యాం పనుల పురోగతి
- జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయికి గాను 456 కోట్ల రూపాయలతో మంజూరైన పనుల్లో 40 కోట్ల రూపాయలు వ్యయం
- జిల్లాలో 4 లక్షల 7 వేల ఇళ్ళకు కుళాయి కనెక్షన్లు మంజూరు
- జిల్లాలో 708 పంచాయతీలు స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటన
- రూ.112 కోట్లతో ద్వారకా తిరుమల, టి.నరసాపురం, నారాయణపురం సబ్‌స్టేషన్ల ఏర్పాటు
- మరో రూ.120 కోట్లతో కొప్పాకలో సబ్ స్టేషన్ మంజూరు
- జగనన్న కాలనీల్లో 772 లే అవుట్‌లలో ఏడు వేల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు
- నవరత్నాల కింద 81 వేల 166 ఇంటి స్థల పట్టాలు, 30 వేల 92 పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు
- జిల్లా వ్యాప్తంగా 29 వేల 80 గృహాలు పూర్తికాగా వివిధ నిర్మాణ దశల్లో మరో 65,522 గృహాలు
- ఆరోగ్యశ్రీ కింద 6 లక్షల 34 వేల మంది అర్హులకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు అందజేత
- జిల్లాలో 2 లక్షల 73 వేల మందికి పింఛన్లు
- జగనన్న విదేశీ విద్యా దీవెన కింద 13 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం
- నూజివీడు బైపాస్ రోడ్డు నిమిత్తం 25 కోట్ల రూపాయలతో భూసేకరణ
- ఏలూరు రైల్వేస్టేషన్ వద్ద ఆర్వోబీకి టెండర్ ప్రక్రియ

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఏలూరు కలెక్టరేట్ : గణతంత్ర వేడుకల సందర్భం గా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు దేశభక్తిని ప్రబోధించే రీతిలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గోపన్నపాలెం వ్యాయామ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు ప్రథమ బహుమతి సెయింట్ థెరిస్సా విద్యార్థుల ప్రదర్శనకు రెండో బహుమతి, కుక్కునూరు, వేలేరుపాడు కె.జి బి.వి పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు తృతీయ బహుమతి, అక్షరా పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు కన్సొలేషన్ బహుమతులను కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందించారు.



ఏలూరు అక్షర స్కూల్ విద్యార్థినుల ప్రదర్శన



సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రథమ స్థానం సాధించిన గోపన్న పాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల విద్యార్థులు



సాంస్కృతిక ప్రదర్శనలను క్లిక్‌మనిపిస్తున్న జిల్లా జడ్జి పురుషోత్తమ కుమార్



పోలీసుల కవాతు

అధికారులలో జోష్ నింపిన 'హై టీ'

జిల్లా కలెక్టర్ బంగ్లాలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన 'హై టీ' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. వారిని కలెక్టర్ దంపతులు ప్రసన్నవెంకటేశ్, డా. మానస వారిని సాదరంగా ఆహ్వానించారు. జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్, ఐజీ అశోక్‌కుమార్, ఫస్ట్ ఏడీజే రామ్‌కుమార్, ఎస్పీ మేరీప్రశాంతి, జేసీ లావణ్యవేణి, డీఎఫ్‌వో రవీంద్రధామ, ఐటీడీఏ పీవో సూర్యతేజ, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ టి శ్రీపూజ, డీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య కార్యక్రమాలు, పాటల పోటీలు, క్విజ్, అధికారుల దంపతులతో సరదాగా నిర్వహించిన కార్యక్రమాలు ఎంతో ఉల్లాసపరిచాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.



324 మందికి ప్రశంసా పత్రాలు






ఏలూరు సిటీ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన 31 మంది జిల్లా స్థాయి అధికారులతో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 293 అధికారులు, సిబ్బందికి ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా అధికారులు (పై చిత్రాల్లో).. అసిస్టెంట్ కలెక్టర్ టి.శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం. సూర్యతేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, జేడీ (ఆపరేషన్) ఏఎస్‌పి, ఎక్సైజ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎన్.సూర్యచంద్రరావు, ఏలూరు ఆర్డీవో ఎస్‌కే ఖాజావలి, ఎన్ఐసీ, జిల్లా ఇన్‌ఫర్మేషన్ అధికారి జీవీఎస్‌ఆర్ శర్మ, పశుసంవర్ధకశాఖ జేడీ డా.జి నెహ్రూబాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, ఏపీఎస్ ఆర్టీసీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఎన్‌వీఆర్ వరప్రసాద్, ఈడీ, బీసీ కార్పొరేషన్, ఎన్.పుష్పలత, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి ఆర్.ఝాన్సీరాణి, డ్వామా శాఖ పీడీ ఎ.రాము, ఎడ్యుకేషన్ అడల్ట్ డీడీ జీసీహెచ్ ప్రభాకర్, డీఈవో పి.శ్యాంసుందర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి డా.ఆర్ఎస్ కుమారేశ్వరన్, డీఎఫ్‌వో ఎస్.రవిశంకర్, జిల్లా ఉద్యానశాఖాధికారి ఎస్.రామ్మోహన్, డిస్ట్రిక్ట్ హెడ్ హౌసింగ్ కేవీఎస్‌ఆర్ రవికుమార్, సీహెచ్‌ఆర్‌వీ స్వామి జిల్లా సబ్‌జైల్స్ అధికారి, ఏలూరు, హెల్త్ సర్వీసెస్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ బి.పాల్ సతీష్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.శర్మిష్ట, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి బి.రవికుమార్, జంగారెడ్డిగూడెం మునిసిపల్ కమిషనర్ డా. పి భవానిప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, పంచాయతీ రాజ్‌ఎస్‌ఈ కె.కేదారేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జి.జాన్‌మోషే, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్.సంజీవరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్.శాంతకుమారి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డాక్టర్ సీహెచ్ సూర్యచక్రవేణి, జిల్లా పరిషత్ సీఈవో కేఎస్ఎస్ సుబ్బారావు, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి కేవీ సాయిప్రసాదరావు ఉన్నారు.

మునిసిపల్ కమిషనర్ల బదిలీ

ఏలూరు టూటౌన్/ నూజివీడు టౌన్, జనవరి 26: ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఏలూరు నగరపాలక సంస్థలో అడిషనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్‌వీవీఎస్ బాపిరాజును మచిలీపట్నం కమిషనర్‌గా బదిలీ చేశారు. అక్కడి కమిషనర్ చంద్రయ్యను ఏలూరు అడిషనల్ కమిషనర్‌గా బదిలీ చేశా రు. నూజివీడు కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్‌ను అద్దం కికి బదిలీ చేయగా ఆయన స్థానంలో మంగళగిరి అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.హేమామాలిని నూజివీడుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తుని కమిషనర్ బీజేఎస్‌పీ రాజును ఏలూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఏవోగా బదిలీ చేశారు. ఇక్కడ ఏవోగా ఉన్న వెంకట్రావు తుని కమిషనర్‌గా పంపించారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సెక్రటరీగా పని చేస్తున్న తిరు మలరావును విజయనగరం అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఏలూరు కార్పొరేషన్ సెక్రటరీగా దివ్యకుమారిని నియమించారు. ఈమె తాడేపల్లిగూడెం మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు



ఏలూరు రూరల్, జనవరి 26 : ఆర్టీసీలో జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోలలో 30 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం జరిగింది. ప్రజా రవాణా సంస్థ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ, ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్.వి.ఆర్ వరప్రసాద్ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. తొలుత జాతీయ జెండా ఆవిష్కరించారు. బి.పి.టి.వో కార్యాలయ ఇన్‌చార్జ్ టి.వేణుగోపాలరావు, అకౌంట్స్ అధికారి నరసింహమూర్తి, డిపో మేనేజరు వాణి, మూడు డిపోల కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

వివాదాలు.. విభేదాలు!

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పక్షాలన్నింటి లోనూ తలనొప్పులు ముదురుతున్నాయి. దీర్ఘకాలికంగా ఉన్న సున్నిత సమస్యలు ఇప్పుడు వివాదాస్పదమై నిలుస్తున్నాయి. జనసేన-టీడీపీ పొత్తు దరిమిలా అనేక నియోజకవర్గాల్లో సీట్లు కేటాయింపు సస్పెన్స్. అధికార వైసీపీలోను అంతర్గతంగా ఇంకా అసంతృప్తి, ఆవేశాలు. ఉమ్మడి జిల్లాలో సగానికి సగం నియోజకవర్గాల్లో ఏదొక వివాదం.. ఇంకో విభేదం తలెత్తుతూనే ఉంది.

- అన్ని పార్టీల్లోను ఇదే తలనొప్పి
- సిట్టింగ్‌లు, ఆశావహులు, కేడర్ మధ్య పొగ పెట్టే యోచన
- సోషల్ మీడియానే దీనికి ప్రధాన వేదిక
- సర్వేలు, తాజా ప్రకటన అంటూ రోజుకో రచ్చ
- పాత కథలకు రంగేసి మళ్లీ తెరముందుకు..
- కొన్ని చోట్ల నేతల మధ్య పొలిటికల్ వార్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

సీటు దక్కించుకోవడానికి ఒకరికి మించి ఒకరు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించి అంతా తామై పని చేస్తున్న అధినాయకత్వాలు ఎటూ తేల్చకపోవడం దీనికంటే మించి కొన్ని నియోజక వర్గాల్లో మార్పు, చేర్పు అంటూ సంకేతాలు ఇవ్వడంతో వివాదాలు, విభేదాలు ముదురుతూనే ఉన్నాయి. ఒకే స్థానంపై పలువురు గురి పెట్టినప్పుడు చెలరేగే వివాదాలకు సోషల్ మీడియాలో అగ్గి రాజేస్తున్నారు. హోం మంత్రి తానేటి వనితను కొవ్వూరు నుంచి గోపాలపురం నియోజక వర్గానికి బదిలీ చేశారు. అయినా కొవ్వూరు వైసీపీలో అసంతృప్తి సెగ తగ్గలేదు. ఈ పరిస్థితి నుంచి బయట పడేందుకు సమన్వయకర్తలు జోక్యం చేసుకుంటున్నా ఫలితం శూన్యం. చింతలపూడి నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే ఎలీజాను మార్చిన తర్వాత కూడా అక్కడ ఎలీజా ప్రభావం కనిపిస్తూనే ఉంది. ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే ఎలీజా మధ్య ఉన్న వివాదంతో వీరిద్దరి సిట్టింగ్ స్థానాలు చెదిరి పోయాయి. వీరి స్థానంలో కొత్త ఇన్‌చార్జ్‌లు వచ్చారు. నూజివీడులో సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రతాప అప్పారావు చివరి వరకు తన తనయుడికి రాజకీయ పట్టాభిషేకం టికెట్ వచ్చిన వెంటనే చేయాలనుకున్నారు. కాని వైసీపీ అధినాయకత్వం ఈ ప్రతిపాదనను తోసిపుచ్చడంతో లోలోన అసంతృప్తితో ఉంటున్నారనే ప్రచారం సాగుతోంది. ఏలూరులోను సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ళ నానికి ధీటుగా మేయర్ నూర్జహాన్ భర్త పెదబాబు రంగంలోకి దిగుతారన్న ప్రచారం ఈ రెండు వర్గాల మధ్య అంతర్గత దూరం పెంచింది. సీట్లు ఖరారు దగ్గర పడినందున ఇక తిరుగులేదని నాని వర్గం ఒక నిర్ణయానికి వచ్చేసింది. తాడేపల్లిగూడెంలో కొట్టు సత్యనారాయణ పట్ల తొలుత అధినాయకత్వం ఊగిసలాడినా విధాన ప్రకటన ఇంకా చేయాల్సి ఉంది.

పొత్తు.. లోలోపల ఇంకో ఎత్తు..

తెలుగుదేశం-జనసేన ఎన్నికల పొత్తుకు దిగాయి. ఏపే స్థానాల్లో పోటీ చేస్తారో బహిర్గతం చేయాల్సి ఉంది. కాని ఈలోపే కొన్ని నియోజక వర్గాల్లో అంతర్గత వివాదాలెన్నో నెలకొన్నాయి. ఉండి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజు టికెట్ తనకేనని ఖాయమని ఇప్పటికే ధీమాగా ఉండగా, ఇంకోవైపు మాజీ ఎమ్మెల్యే శివరామరాజు వర్గం ఈ స్థాయిలోనే ధైర్యంగా ఉంది. తెలుగుదేశం నాయకత్వం దీనిపై స్పష్టతకు రాలేదు. శివరామరాజుకు టికెట్ ఇస్తారా లేదా పార్టీ సేవలకు వీలుగా ఇంకో రకంగా ఉపయోగించుకోబోతున్నారా అనేది తేలకపోవడంతో వీరిద్దరి కేడర్ మధ్య అగాధం నెలకొంది. నరసాపురం లోను ఈ తరహా పరిస్థితే. చాన్నాళ్ల నుంచి రామరాజు, బందారు మాధవ నాయుడు వర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. నియోజక వర్గంలో



ప్రజల పక్షాన ఆందోళనలు విడివిడిగా నిర్వహిస్తూనే ఉన్నారు. చింతలపూడి నియోజకవర్గంలోను అభ్యర్థి ఎవరనేది బహిరంగంగా తేల్చలేదు. ఇక్కడ టికెట్ తనకే ఖాయమని అనిల్ బొమ్మాజీ, ఇంకోవైపు రోషన్‌కుమార్ ప్రచారం చేస్తుండడంతో కేడర్ సస్పెన్స్‌లో మునిగి తేలుతోంది. గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును కొవ్వూరు నుంచి బరిలోకి దింపబోతున్నారని ప్రచారం సాగుతోంది. ఇదే సీటుపై మాజీ మంత్రి పీతల సుజాత ఆశలు పెంచుకున్నారు. దెందులూరు నియోజకవర్గంలో చింతమనేనికి వ్యతిరేకంగా కొందరు ఎదురు తిరిగారు. పర్యావసానంగా ఇంకొందరిపై క్రమశిక్షణకు పార్టీ సిఫార్సు చేసింది. ఇక్కడ అనవసర రాద్ధాంతానికి ఇంకొందరు ప్రయత్నిస్తున్నారు.

సోషల్‌గా వివాదాలు..

పార్టీల మధ్య, నేతల మధ్య పొగ రాజేసేందుకు సోషల్ మీడియా ఇప్పుడు వేదికగా మారింది. ఎప్పుడో ఏళ్ల కాలం నాటి పోస్టులను తిరిగి తాజాగా తెరముందుకు తేవడం కేడర్‌లో కొంత గందరగోళం సృష్టించడం రివాజుగా మారింది. చాన్నాళ్ల క్రితం పార్టీలు కొన్ని ఆయా నియోజకవర్గాల కన్వీనర్లను పిలిచి మీరు నియోజకవర్గంలో ఏ గ్రేడ్‌లో ఉన్నారో వివరించి చెప్పాయి. అప్పుడెప్పుడో సాగిన ఈ భేటీల సారాంశాన్ని ఈ మధ్యన కొత్తగా జరిగినట్టు సోషల్ మీడియాలో వెలుగు చూడడం తీవ్ర గందరగోళాన్ని రేపుతున్నాయి. ప్రత్యేకించి కావాలనే కొందరు వివాదాలు, రాద్ధాంతాలకు ఉసిగొల్పుతున్నారు. వ్యక్తుల మాటలు, నేతల విమర్శలను వక్రీకరించడానికి వెనుకాడడంలేదు. ప్రత్యేకించి ఈ మధ్య కాలంలో తెలుగుదేశం, జనసేన మధ్య పొత్తులో భాగంగా ఈ పార్టీ ఇన్ని స్థానాల్లో... ఆ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయబోతుందంటూ తెగ ఊదరగొట్టేసి కేడర్ మధ్య అగ్గిరాజేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ఒకరిద్దరు సీటు కోసం పోటీపడుతుండగా వీరిలో ఒకరికి లైన్ క్లియర్ అయినట్టు సోషల్ మీడియా వేదికగా వస్తున్న సమాచారం కాస్తా మరింత విభేదాలకు దారితీస్తూనే ఉంది. రానున్న రోజుల్లో ఈ వివాదాలు, విభేదాలు మరింత రసకందాయంగా మారబోతున్నాయి.

ఫిబ్రవరి మొదటి వారంలో టీడీపీలోకి పార్థసారథి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

సీఎం జగన్‌పై విశ్వసనీయత లేని కారణంగా ఒక్కో నాయకుడూ వరుసగా వైసీపీని వీడుతున్నారు. అదే క్రమంలో మరో మాజీ మంత్రి, కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. మూడు రోజుల క్రితమే కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్‌ను వెంటబెట్టుకుని ఆయన చంద్రబాబును హైదరాబాద్‌లో కలిశారు. తాజాగా ఏలూరు జిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి ఆయనకు అవకాశం దాదాపుగా ఖరారైనట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఫిబ్రవరి మొదటివారంలో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకోబోతుండగా, అంతకు మునుపే ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారన్న విషయంపైనా స్పష్టత వస్తుందని టీడీపీ వర్గాల ద్వారా తెలుస్తోంది. పెనమలూరు నుంచి అవకాశం లేకపోతే తాను నూజివీడు నుంచి పోటీ చేసేం దుకు ఆసక్తిగా ఉన్నట్టు టీడీపీ దృష్టికి ఆయన తీసుకెళ్లారని జిల్లాలో చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కాగా అప్పటి నుంచి సారథి టీడీపీలో అప్పుడో, ఇప్పుడో చేరతారన్న వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఆయనతో పాటు మరికొందరు నేతలు వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు.



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారంఅలంపురం ఆంధ్రజ్యోతి కార్యాలయంలో మువ్వన్నెల జెండాను బ్రాంచ్ మేనేజర్ బి. హరిబాబు ఆవిష్కరించారు. యాడ్ మేనేజర్ గోపాలకృష్ణంరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. -తాడేపల్లిగూడెం







విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, డ్వామా- రెండు, వ్యవసాయ శకటానికి మూడో బహుమతి



జాతీయజెండా ఆవిష్కరించిన ఆచార్యులు

మహనీయుల త్యాగాలు ఆదర్శంగా తీసుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 26: మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీ.ఆర్.కె.శాస్త్రి అన్నారు. నిట్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం శాస్త్రి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వం భారత దేశ గొప్పతనమన్నారు. రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలన్నారు. డీన్‌లు డాక్టర్ టి.కురుమయ్య, వి.సందీప్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన విశ్వవిద్యాలయంలో..



మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేస్తున్న వీసీ

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 26: వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి డాక్టర్ టి. జానకిరామ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన వర్సిటీలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, ఏఎస్ పద్మావతమ్మ, ఎల్.నారంనాయుడు, డి.వెంకటస్వామి పాల్గొన్నారు.

మార్టేరులో వ్యవసాయ పరిశోధనా స్థానంలో..

పెనుమంట్ర, జనవరి 26: మార్టేరులో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ఎం. భరతలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జయహో భారత్..

ఘనంగా గణతంత్ర దినోత్సవం

పెండింగ్ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే ఉత్తమం





కోర్టు వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి పురుషోత్తమ్ కుమార్, డీఐజీ కార్యాలయం వద్ద ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు క్రైం, జనవరి 26 : పెండింగ్ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే గుర్తింపు పొందామని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ్‌కుమార్ అన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కోర్టు వద్ద జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. తొలుత అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ, 1926లో జిల్లా కోర్టు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం జిల్లాలో 49 కోర్టులు, ఏలూరు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరంలో జిల్లా అదనపు కోర్టులు ఉన్నాయన్నారు. తాను 2022 ఏప్రిల్‌లో బాధ్యతలు స్వీక రించానని, అప్పట్లో 65,538 కేసులు పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుతం 28,352 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. లోక్‌అదాలత్‌లో 25,610 కేసులు పరిష్కరించామని, రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లాగా గుర్తింపబడ్డామన్నారు. న్యాయమూర్తులు, కోర్టు పరిపాలనాధికారి ఎస్. నాగరాజు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు బి.వి.కృష్ణారెడ్డి, బార్ ప్రతినిధి తిగిరిపల్లి సుబ్బారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, న్యాయమూర్తి పురుషోత్తమకుమార్ కెమెరా చేతబట్టి వేడుకల్లో పాల్గొన్నవారందరినీ ఫొటోలు తీస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. గౌరవవందనం చేయడానికి వచ్చిన పోలీస్ సిబ్బందిని, న్యాయమూర్తులను, కోర్టు సిబ్బందిని ఫొటోలు తీసి వాటిని వారికి చూపి ఆనందాన్ని పంచుకున్నారు. ఏలూరు రేంజ్ డీఐజీ కార్యాలయం వద్ద ఐజీ జి.వి.జి. అశోక్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ప్రజలందరికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టరేట్‌లో ..

ఏలూరుసిటీ, జనవరి 26: ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, అంబేడ్కర్‌లకు నివాళులర్పించారు. పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. ప్రతి ఒక్కరు దేశ సమగ్రతా, సమైక్యతకు కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఎస్ ఆర్ఎస్ఎస్ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సత్యనారాయణ, బాబ్జీ, భానుశ్రీ, సెట్‌వెల్ సీఈవో మెహర్రాజ్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి ఆర్. మణి, ఏఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయం...

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని జడ్పీ సీఈవో కెఎస్ఎస్ సుబ్బారావు ఆవిష్కరించారు. దేశభక్తిని అలవరచుకోవాలన్నారు. డిప్యూటీ సీఈవో ఎస్.నిర్మలాజ్యోతి, జి. శ్రీధర్‌రాజు , ఏఓలు పి.వి.వి. ప్రకాష్, సిహెచ్. రత్నగిరి, సీతామహాలక్ష్మి, రజనీప్రభ, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్ ప్రదర్శనలు

● ఏలూరు కలెక్టరేట్: పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాల్స్‌ను కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్, జిల్లా జడ్జి పురుషోత్తంకుమార్, ఎస్పీ డి.మేరీప్రశాంతి, జేసీ బి.లావణ్యవేణి సందర్శించారు. ఆయాశాఖల ద్వారా అమలౌతున్న ప్రగతిని ప్రదర్శించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్త్రీనిధి కింద 22,300 మంది సభ్యులకు రూ.154.82 కోట్లు రుణాలు అందజేశారు. సేవ్ గర్ల్ పేరిట చేసిన బోర్డ్ పై సంతకాలు చేశారు. ఉద్యాన శాఖ, పశుసంవర్థకశాఖ, డీఆర్‌డీఏ స్టాల్స్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందాయి. విద్యాశాఖ శకటానికి ప్రథమ, డ్వామా శకటానికి ద్వితీయ, వ్యవసాయశాఖ శకటానికి తృతీయ, మత్స్యశాఖ శకటానికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి.

అభివృద్ధిని ప్రతిబింబించేలా..

● భీమవరం: పలు శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా పెరేడ్‌లో శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఉన్నాయి. డీఆర్‌డీఏ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రదర్శించారు. వైద్యం, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ప్రదర్శిస్తూ వైద్య ఆరోగ్య శాఖ, జలజీవన్ మిషన్ , ఇంటింటికీ కుళాయితో గ్రామీణ నీటి సరఫరా, జగనన్న కాలనీలతో హౌసింగ్, ఫైర్, పోలీస్ శాఖలు, మౌలిక వసతుల కల్పన, రీ సర్వే అంశాలతో రెవిన్యూ శాఖ, డిజిటల్ తరగతులు, బైజూస్, నాడు-నేడు కాన్సెప్ట్‌తో విద్యాశాఖలు తమతమ శకటాలను ప్రదర్శించాయి.


ఎస్పీ కార్యాలయం..

● ఏలూరు క్రైం: భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ఎస్పీ మేరీ ప్రశాంతి అన్నారు. ఎస్పీ క్యాంపు కార్యాలయం, ఏలూరు అమీనాపేటలోని సురేష్‌చంద్ర ఇంగ్లీష మీడియం పోలీసు స్కూలు వద్ద జాతీయ జెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు.



క్యాంపు కార్యాలయం వద్ద సెల్యూట్ చేస్తున్న ఎస్పీ

సేవామార్గంతోనే తృప్తి



చెక్ అందజేస్తున్న కావూరు సాంబశివరావు

పెదవేగి, జనవరి 26 : సేవా మార్గమే వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు అన్నారు. అంకితభావం, పట్టుదల, తపన ఉంటే సామాన్యుడు తిరుగులేని శక్తిగా ఎదుగుతాడని ఆయన చెప్పారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భోగాపురం జాతీయ రహదారి పక్కనే 2016లో 235 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారీ జాతీయ పతాకాన్ని విజయవాడ సమరసత గంగానమ్మ ఆలయ పూజారి పెయ్యల గురవయ్య శుక్రవారం ఎగురవేశారు. కావూరు మాట్లాడుతూ, ధనం ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, ఎంతమందికి సాయం చేశామన్నదే ప్రధానమన్నారు. ఐదెకరాల ఆసామి జీవితం నుంచి వందల కోట్లు సంపాదించినా తృప్తిలేదని, ఒకరికి చేసిన సాయంలోనే తనకు ఎనలేని తృప్తి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

వైజాగ్ గీతం విశ్వవిద్యాలయం చైర్మన్ భరత్ మాట్లాడు తూ, న్యాయం, స్వేచ్ఛా, సమానత్వం అనేవి వ్యక్తిని ఉన్నత స్థితికి చేర్చుతాయన్నారు. ప్రతి రంగంలోనూ మహిళల సాధికారత కనిపిస్తోందని అన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఆర్ఎస్ఎస్ సహక్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ మాటాడుతూ, రాబోయే రోజుల్లో ప్రపంచ దేశాలు తలదన్నేలా భరతమాతను తలెత్తిచూసే ఎత్తులో మనమంతా నిలబెట్టా లని చెప్పారు. తొలుత భోగాపురం విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం భారీ జాతీయ



పతాక స్థలం అభివృద్ధికి కావూరు ట్రస్ట్- ఆర్ఎస్ఎస్‌కు రూ.పది కోట్లు, ఎకరం స్థలాన్ని భరత్ కుమార్‌కు సాంబశివరావు అందించారు. పతాక ఏర్పా టు కర్త కావూరు బాస్కర్‌ను సత్కరించారు. వెలగపూడి రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, దిమ్మిటి నాగమల్లేశ్వరి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, చలమోలు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.





ఏలూరు జిల్లాలో రెండు, మూడవ స్థానాల్లో నిలిచిన సాంస్కృతిక ప్రదర్శనలు





పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆకట్టుకున్న శకటాలు... విద్యాశాఖ.. గ్రామీణాభివృద్ధి





వైద్యఆరోగ్యం.. జగనన్న స్వచ్ఛసంకల్పం..

అమ్మో.. పులి..

» భయబ్రాంతుల్లో సత్తెన్నగూడెం ప్రజలు, రైతులు



పులి పాదముద్రలు

ద్వారకాతిరుమల, జనవరి 26: అమ్మో.. పులి అంటూ సత్తెన్నగూడెంలో ప్రజలు, రైతులు భయభ్రాంతులకు గురౌతున్నారు. స్థానిక ఒక వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం ఉదయం పెద్దపులి అడుగు జాడలను గుర్తించిన రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధికారులకు చెప్పినా ఎవరూ స్పందించలేదని ప్రాణాలు అరచేతిలో ఉంచుకుని తిరుగుతున్నట్లు వాపోతున్నారు. పులి అడుగుజాడలకు సమీపంలోనే ఫెన్సింగ్‌కు పులివెంట్రుకలు చిక్కినట్లు గుర్తించారు. ఇవి ఖచ్చితంగా పెద్దపులికి చెందినవే అంటూ భయపడుతున్నారు.



నల్లజర్లలో పాదముద్రలు గుర్తిస్తున్న అధికారులు

● నల్లజర్ల: అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తోందని, ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారని ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై అటవీ శాఖ అధికారులు స్పందించారు. డిఆర్‌వో వేణుగోపాల్ సిబ్బందితో పులి ఆచూకీ కోసం అన్వేషణ ప్రారంభించారు. పులి పాదముద్రలు సేకరించారు. పులి వెళ్లిన ప్రదేశాలను పరిశీలించారు. సేకరించిన ప్లగ్ మార్క్స్‌ను ఉన్నతాధికారులకు పంపించామని త్వరలో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

● దెందులూరు : పెరుగుగూడెంలో పులి ఉందంటూ కలకలం ప్రారంభమైంది. యలమర్తి యలమర్తి వేణుగోపాల్‌కు చెందిన గేదేల పాక , మొక్క జొన్న తోట లో పులి తిరిగిన గుర్తులు ఉన్నయంటూ అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పరిశీలించారు. దీంతో చల్లచింతలపూడి,పంగిడిగూడెం గ్రామస్థులు భయందోళన చెందుతున్నారు.

చిరంజీవికి మాగంటి అభినందనలు



ఏలూరు టూటౌన్, జనవరి 26: కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించినందుకు ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు. చిరంజీవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బీబీ రాజు పాల్గొన్నారు.

మెగా అభిమానుల సంబరాలు



స్వీట్లు పంచుతున్న అభిమానులు

నరసాపురం టౌన్, జనవరి 26:మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించడంపై మెగా అభిమానులు హర్షంవ్యక్తం చేశారు. శుక్రవారం అంబేడ్కర్ సెంటర్‌లో బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టి కేక్ కట్ చేశారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొగల్తూరుకు చెందిన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోపల్లి శ్రీనువాస్, పులపర్తి సుబ్బారావు, గుగ్గిలపు బుజ్జీ, చెన్నంశెట్టి నాగు, దివి సత్యన్, ప్రభాకర్, పోలిశెట్టి సాంబ, సత్తిబాబు, పిల్లా శ్రీహరి, ములస్వామి, కర్నేని లక్ష్మీనారాయణ, అడ్డాల బాబి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిరాకరిస్తే ఫిర్యాదు చేయండి

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 26 : జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు యధాతథంగా కొనసాగుతున్నాయని, ఎక్కడా వైద్యచికిత్సలు నిలిపివేయలేదని ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోగులు నేరుగా 104, 108 సేవలను ఉపయోగించుకుని ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చునన్నారు. ఏ ఆస్పత్రిలోనైనా వైద్యసేవలు నిరాకరిస్తే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు.

పారిజాతగిరిలో అధ్యయనోత్సవాలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం, జనవరి 26 : గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న దివ్య ప్రబంధ అధ్యయనోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నమ్మాళ్వార్ అనుగ్రహించిన తిరువాయి మోజి దివ్య ప్రబంధం సేవా కాలమును మూడు రోజులు పాటు ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో కోరుకొండ నుంచి విచ్చేసిన మార్గపురి రంగాచార్యులు నిర్వహిస్తారని, మూడవ రోజు ఆదివారం నిర్వహించే నమ్మాళ్వార్ మోక్షోత్సవంతో పూర్తి అవుతాయని కార్యనిర్వహణ అధికారి మాణికల రాంబాబు తెలిపారు.

మద్ది చెట్టులో వినాయకుని రూపం



మొగల్తూరు, జనవరి 26: మరిడిమహాలక్ష్మమ్మ ఆలయంవద్ద మద్దిచెట్టులో వినాయకరూపం కనబడింది. మద్ది చెట్టు కింది భాగంలో వినాయకుని రూపంలో వేర్లు వచ్చాయి. భక్తులు వినాయకుడు చెట్టులో వెలిశాడని పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీ

ఏలూరు క్రైం, జనవరి 26 : కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ టి.గోపాల్‌రెడ్డిని ఏలూరు విజిలెన్స్ విభాగానికి, అక్కడే పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆర్‌సిహెచ్ చిట్టిబాబును ఏలూరులోని ఐఎంఎల్ డిపోకు , ఏలూరు విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆర్.వి. రామశివను ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి డిపోకు, ఏలూరు విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న జె.శ్రీనివాస్‌ను డిస్ట్రీ విభాగానికి, ఏలూరు ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ డి శ్రీనివాస్‌ను సామర్లకోట ఐఎంఎల్ డిపోకు, ఏలూరు ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఎం.వి. రమేష్‌ను నిడమానూరు ఐఎంఎల్ డిపోకు, కోనవరం విడిహెచ్ ఆగ్రోవెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం. సూర్య ప్రకాశరావును ఏలూరు విజిలెన్స్ విభాగానికి , ఎన్టీఆర్ జిల్లా గండేపల్లిలోని సెంటిని బయో ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఓ మాధవిని ఏలూరు ఎపీఎస్‌బీసీఎల్ డిపోకు బదిలీ చేశారు.

క్రైం కార్నర్

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

యలమంచిలి, జనవరి 26: పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలివి. కలగంపూడికి చెందిన వాస్తవాయ సోమరాజు(62) మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్యం క్షీణించడంతో ఈనెల 24న పురుగుమందు తాగి ఆత్మహత్యాత్నంకు పాల్పడడంతో కుటుంబసభ్యులు అతడిని భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కుమారుడు ఆంజనేయరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ కె.శివన్నారాయణ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యం.. స్కూల్ బస్సుకు ప్రమాదం



పాలకొల్లు రూరల్, జనవరి 26: భీమవరం బైపాస్ రోడ్డులో శుక్రవారం ఉదయం ఓస్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రహదారి పక్కనే ఉన్న పబ్లిసిటీ హోర్డింగ్ బోర్డును ఢీ కొట్టడంతో బస్సు ముందు అద్దాలి పగిలిపోయాయి. విద్యార్థులు హాహాకారాలు పెట్టడంతో స్థానికులు విద్యార్థులను బయటకు తీశారు. బస్సులో 36 మంది సురక్షితంగా ఉన్నారు. పట్టణ ఎస్‌ఐ బి.శ్రీనివాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం కారణంగా ప్రమాదం జరిగిందని చెప్పారు.

ఉభయ గోదావరి జిల్లా టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యునిగా పృథ్వీరాజ్



నియామకపత్రాన్ని అందుకుంటున్న పృథ్వీరాజ్

పెంటపాడు, జనవరి 26: ఉభయగోదావరి జిల్లా టెలిఫోన్ అడ్వయిజరీ (బీఎస్ఎన్ఎల్) కమిటీ సభ్యునిగా రావిపాడుకు చెందిన బీజేపీ నేత పెదపోలు పృథ్వీరాజ్‌ను నియమించారు. ఈమేరకు కేంద్ర టెలికం మంత్రిత్వ శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ నియామకపత్రాన్ని శుక్రవారం ఆయనకు అందజేశారు. తనకు సహకరించిన పాకా సత్యనారాయణ, ఆకుల లీలాకృష్ణ తదితరులకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య వివాహ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా సర్వేశ్వరరావు



నరసాపురం, జనవరి 26: ఆర్యవైశ్య వివాహ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా నరసాపురం పట్టణానికి చెందిన సమయమంతుల సర్వేశ్వరరావు నియమితు లయ్యారు. గుంటూరులో శుక్రవారం రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరిగాయి. నిమాయకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రమసత్యనారాయణ, మాజీ ఎంపీ టీజే వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ అందజేశారు.

రహదారి మార్గంలేక ఆదివాసీ మహిళ ప్రసవవేదన



గర్భిణిని డోలీలో మోసుకొస్తున్న ఆదివాసీ యువకులు

కుక్కునూరు, జనవరి 26 : జిన్నెలగూడెం గ్రామానికి చెందిన ఓ ఆదివాసీ మహిళ ప్రసవం కోసం తీవ్ర అవస్థలు పడింది. డోలీలో ఆసుపత్రికి తరలించారు. మారుమూల అటవీ ప్రాంతం కావడంతో రహదారి సౌకర్యం లేదు. కేవలం నడక మార్గమే శరణ్యం. కూరం కోసి గర్భిణి. కాగా శుక్రవారం పురిటినొప్పులు వచ్చాయి. దీంతో ఆమె బంధువులు డోలీ కట్టి అందులో మహిళను కూర్చోబెట్టి నాలుగు కిలోమీటర్లు అటవీ మార్గం నుంచి వచ్చి సమీప రెడ్డిగూడెం గ్రామానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి ఆశ వర్కర్, సచివాలయ సిబ్బంది 108 అందుబాటులో లేకపోవడంతో టాటా మ్యాజిక్ వాహనం ఏర్పాటు చేసి కుక్కునూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ రమేష్ వైద్యం అందించగా ఆమె ప్రసవించింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్టు డాక్టర్ రమేష్ తెలిపారు. ఇది ఇలా ఉండగా మారుమూల అటవీ ప్రాంతానికి రహదారి మార్గం ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల అయినప్పటికీ ఆదివాసీల అవస్థలు తీరడం లేదని సీపీఐ మండల కార్యదర్శి ఎం.వెంకటాచారి ఆరోపించారు.



టి.నరసాపురంలో జాతీయ పతాకావిష్కరణ







జెండా వందనం చేస్తున్న తపనా చౌదరి, ఐటీడీఏలో పీవో సూర్యతేజ, ద్వారకా తిరుమలలో జాతీయ పతాకావిష్కరణ, కుక్కునూరు, పెదవేగిలో పతాకావిష్కరణ



చింతలపూడిలో మహిళను సత్కరిస్తున్న తహసీల్దార్

త్రివర్ణ పతాకం రెపరెపలు

• ఘనంగా గణతంత్ర వేడుకలు • జాతీయ పతాకానికి వందనం

ఏలూరు కార్పొరేషన్, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మూడు రంగుల జెండా రెపరెపలాడింది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. డీసీఎంఎస్ ఆవరణలో చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, సిబ్బంది సమక్షంలో జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వెల్లంకి కృష్ణమోహన్, సుధాకర్, వెంకటేశ్వరరావు, మోహన్, సుబ్బారావు, వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. దోనేపూడి లోవరాజు, సుందరనీడి ప్రసాద్, సరిది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కమ్ముల కృష్ణ, బురదకుంట క్రాంతి, గౌడు రంగబాబు, దండుబోయిన చంద్రశేఖర్, లంకా రామ్మోహన్, లావణ్య కోసూరి చంద్రకాంతం, తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు ఎడ్యుకేషన్: నగరంలోని పలు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి, పిల్లలకు మిఠాయిలు పంచారు. చిన్నారుల నృత్యప్రదర్శనలు, గీతాలాపనలు, నాటికలు ఆకట్టుకున్నాయి. ఆర్.ఆర్.పేట శ్రీశర్వాణి హైస్కూలు, కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల పరేడ్ ఆకట్టుకుంది. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. గాంధీ ఆంధ్ర జాతీయ విద్యాలయం పూర్వవిద్యార్థులు బూట్లు, డిక్షనరీలను పంపిణీ చేశారు.

● ఏలూరు రూరల్: రూరల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బండి ప్రణవి జాతీయజెండా ఆవిష్కరించారు. ఎంపీపీ పెనుమచ్చ శ్రీనివాసరాజు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బి.సోమశేఖర్, రూరల్ తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చాటపర్రులోని తహసీల్దార్ కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరించారు. మాదేపల్లి, జాలిపూడి, శ్రీపర్రు, పాలగూడెం, పంచాయతీ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. శనివారపుపేట జడ్పీ హైస్కూల్, జింగిల్‌బెల్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● ఏలూరు టూటౌన్: దేశ రక్షణ కోసం సేవలందిస్తున్న సైనికులకు ప్రతీ ఒక్కరు జీవితాంతం రుణపడి ఉండాలని తపనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామంజనేయ చౌదరి అన్నారు. కోటదిబ్బలో మాజీ సైనిక సంఘం కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో తపనా చౌదరి జాతీయ పతాకం ఆవిష్కరించారు. తన సోదరుడు బ్రహ్మానంద చౌదరి ఇండియన్ నావీలో సేవలందించారన్నారు. మాజీ సైనిక సంక్షేమ సంఘానికి చౌదరి, రేణుక దంపతులు రూ.5 లక్షలు విరాళం ప్రకటించారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం చైర్మన్ వాసుకీశర్మ, సుబ్బారావు, భాస్కర, రమేష్, పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పతాకావిష్కరణ చేశారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి, పాలి ప్రసాద్, పూజారి నిరంజన్, నాగరాజు, సంధ్యా తంగిరాల సురేష్, లంకపల్లి మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

● బుట్టాయగూడెం: మహనీయుల త్యాగాలను నేటితరం గుర్తుంచుకోవాలని ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజ అన్నారు. ఐటీడీఏ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిర గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఉత్తమ సేవలందించిన ఐటీడీఏ పరిధిలోని పలువురు ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. గిరిజన చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు అలరించాయి. డీడీ పీవీఎస్.నాయుడు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. దుద్దుకూరు పాఠశాలలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు ఇతర చోట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపాల్స్ జెండాను ఎగురవేశారు.

● పోలవరం: మండలంలో పలుచోట్ల జాతీయ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ఎస్ఈబీ స్టేషన్, గ్రామ సచివాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. తహసీల్దారు బి.సుమతి, సర్పంచ్ పొడుం పుష్ప, కోరశిక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు పాల్గొన్నారు.

● టి.నరసాపురం: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో తహసీల్దార్ జేవీ.సుబ్బారావు, ఎంపీడీవో మంగా కుమారి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ జె.కల్పనారాణి, పంచాయతీల్లో కార్యదర్శులు, అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డీఎస్‌బీ శంకరరావు, పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ మోదుగు సునంద, ఎంపీటీసీ నార్లపాటి వెంకటేశ్వరరావు, ఎంఈవో ఎస్.కళ్యాణి, సంపత్ కుమారి, రాంప్రసాద్, దేవరపల్లి సీతారాం ప్రసాద్, వీఆర్వోలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● వేలేరుపాడు: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఐ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో మూర్తి, తహసీల్దార్ ఎలీషా, వేలేరుపాడు జెడ్పీ హైస్కూల్, అంబేడ్కర్, ఇందిరాగాంధీ విగ్రహాల వద్ద, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ పతాకం ఆవిష్కరించారు.

● కామవరపుకోట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. తడికలపూడి పాఠశాలలో హెచ్ఎం వి.సునీల ప్రియదర్శిని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. గుంటుపల్లి పంచాయతీ వద్ద కార్యదర్శి రత్నకుమారి జెండా ఎగురవేశారు. సర్పంచ్ గోరిక దాసు గాంధీ, బోస్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కామవరపుకోట పంచాయతీ వద్ద సర్పంచ్ కరిపోతు అనూష, కార్యదర్శి శ్రీనివాసరావు, రావికంపాడు, ఉప్పలపాడు, ఆడమిల్లి, తడికలపూడి, కళ్ళచెరువు, సాగిపాడు, తదితర పంచాయతీల్లో జెండా ఆవిష్కరించారు.

● లింగపాలెం: మండలంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం, తహసీల్దార్ మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● భీమడోలు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. భీమడోలు టీడీపీ క్యాంపు కార్యాలయంలో గన్ని వీరాంజనేయులు జెండా ఎగురవేశారు. భీమడోలు పంచాయతీలో సర్పంచ్ పాము సునీత మాన్‌సింగ్ జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. ఎంఎంపురం హైస్కూలు, కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● ద్వారకాతిరుమల: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బొండాడ మోహినీ వెంకన్నబాబు జెండా వందనం చేశారు. ఎస్ఐ సుధీర్, తహసీల్దారు సతీష్, ఈవోపీఆర్డీ సుబ్బరాయన్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.

● చింతలపూడి: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించారు. తహసీల్దార్ కృష్ణజ్యోతి, జెండా ఆవిష్కరించారు. వ్యాసరచన, ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు శాలువ కప్పి బహుమతులు అందించారు. ఎంపీడీవో మురళీకృష్ణ, ఏడీఏ నాగకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సిమధుబాబు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ షేక్ హఫీజ, మున్సిపల్ కమిషనర్ నల్లా రాంబాబు, సబ్ రిజిస్ట్రార్ శ్యాం నాగేశ్వరరావు, జాతీయ పతాకం ఆవిష్కరించారు.

● కొయ్యలగూడెం: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొయ్యలగూడెం పట్టణంలో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో శ్రీలక్ష్మి, ఎస్సై విష్ణువర్ధన్, జెండా ఆవిష్కరించారు. అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. బోడిగూడెం పంచాయతీ వద్ద జెండా తిరగబడడాన్ని గమనించిన సిబ్బంది తక్షణమే సరి చేశారు.

● కుక్కునూరు: సీఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ప్రమద్వర జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. కుక్కునూరు పంచాయతీ వద్ద సర్పంచ్ మీన, పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు జాతాయ జెండా ఆవిష్కరించారు.

● జీలుగుమిల్లి: తహసీల్దార్ సుందర్‌సింగ్ జాతీయ పతాకం ఆవిష్కరించి దేశ నాయకులు చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో, జడ్పీ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీపీ కొర్ర పోశమ్మ, జెడ్పీటీసీ మల్ల వసంత్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంఇవో కె.శ్రీనివాస్, హెచ్ఎంలు రాజు, పద్మావతి ఉన్నారు.

● పెదవేగి: దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాలలో ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు పొలిమేర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దారు ఎన్.నల్లయ్య, ఎంపీడీవో జి.రాజ్‌మనోజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ తాతా రమ్య, అధికారులు పాల్గొన్నారు.

● పెదపాడు: రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తేజరతన్, తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దారు విజయకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శుభశేఖర్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.



సీఆర్ రెడ్డి కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల పరేడ్






కామవరపుకోట, లింగపాలెం, జీలుగుమిల్లి, పోలవరం మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకం ఆవిష్కరించి జెండా వందనం చేస్తున్న అధికారులు, విద్యార్థులు

జగన్‌ను దించడానికి ప్రజలు సిద్ధం : గన్ని



సమావేశంలో మాట్లాడుతున్న గన్ని

ఏలూరు టూటౌన్, జనవరి 26: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం బడేటి చంటితో కలిసి విలేకరులతో మాట్లాడారు. హ్యాపీగా దిగిపోతా అంటూ సన్నాయినొక్కులు నొక్కుతున్నావు. ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని అర్థమైందా జగన్ అంటూ ప్రశ్నించారు. ఇప్పటికిపుడు ఎన్నికలు వస్తే దిగిపోవడానికి ఏమాత్రం ఆలోచించనని జగన్ చెప్పడాన్ని చూస్తే ఓటమి భయం పట్టుకుందన్నారు. అస్తవ్యస్త, దిక్కుమాలిన పాలనతో ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని ఊహించలేదా అని ప్రశ్నించారు. దేశంలో రాష్ట్రాన్ని 29వ స్థానంలోకి దిగజార్చడని అన్నారు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేశాడన్నారు.

● ఏలూరు టూటౌన్: వైసీపీ ఓటమి ఖయమని నిర్ధారణ కావడంతో జగన్ తీవ్ర నైరాశ్యంలో ఉన్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం 15వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పథకాలు ప్రజలకు వివరించారు. ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

చరమాంకంలో జగన్‌రెడ్డి రాజకీయ జీవితం



గ్యారెంటీ పత్రం అందిస్తున్న చింతమనేని

పెదవేగి, జనవరి 26: జగన్‌రెడ్డి రాజకీయ జీవితం చరమాంకానికి చేరుకుందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఇంటికి పోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. అమ్మపాలెంలో శుక్రవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి భవిష్యత్ గ్యారంటీపై టీడీపీ ముద్రించిన గ్యారంటీ పత్రాన్ని అందించారు. అవినీతి, అక్రమాలతో నిండిన వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి జనం సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రాభివృద్ధి తిరిగి ప్రారంభమవుతుందని, ఆరోజున జగన్ జైలుకే పోతాడని ప్రభాకర్ చెప్పారు. తాతా సత్యనారాయణ, చందు శ్రీను, వీరయ్య, మురళి, జ్యోతి, ఏసుపాదం, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

● కామవరపుకోట: వడ్లపల్లిలో తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారధిబాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి సూపర్-6 పథకాల కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంతకాలతో కూడిన బాండ్ పత్రాలను అందజేశారు. సత్యనారాయణ, తాతా రాజు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● టి.నరసాపురం: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ అన్నారు. తిరుమలదేవిపేట ఎస్సీ కాలనీలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వడ్డే శ్రీను, తోట నాయుడు, పండు, వీర్రాజు, సురేష్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో పది లక్షల కోట్లు అప్పు మిగిల్చారు

చింతలపూడి: జగన్ పాలనలో దళిత విద్యార్థులకు, దళితులకు అన్యాయం జరిగిందని, ఎస్సీ వర్గాలకు కేటాయించాల్సిన నిధులు దారిమళ్లించారని, రాష్ట్రంలో పది లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని టీడీపీ నేత జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దిగిపోవడానికి సిద్ధమేనని జగన్ చెప్పడం చూస్తే ప్రజల మనోగతం ఆయనకు తెలిసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ పథకాలు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లించి ఆ వర్గాలను అణగతొక్కేశారన్నారు. మాటూరి వెంకట్రామయ్య, కోండ్రు దేవ, చిట్టూరి ధర్మరాజు, బోడా నాగభూషణం, అనీష్‌కుమార్, లీలాప్రశాంతి, డి.వీరేంద్ర పాల్గొన్నారు.

బొరగం సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

జీలుగుమిల్లి, జనవరి 26: రాష్ట్రంలో పాలన భ్రష్టు పట్టిందని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. పి.అంకంపాలెంలో శుక్రవారం బీసీల సమావేశం నిర్వహించారు. బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు గతంలో టీడీపీ హయాంలో జరిగిన మేలు, ప్రస్తుతం జరిగిన అన్యాయంపై టీడీపీ రాష్ట్ర అధికార కార్యదర్శి దాసరి శ్యాంమ్ సుందర్ శేషు వివరించారు. ఎస్టీల అభివృద్ధికి ఐటీడీఏలు ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వర యాదవ్ అన్నారు. నాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆకుల సత్యనారాయణ కొందరు యువకులు, మహిళలు బొరగం శ్రీనివాసులు సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఉండవల్లి సోమసుందరం, పారేపల్లి రామారావు, కొండపల్లి రవి, తోట బాలు, ఆకిరెడ్డి ప్రసాద్, బొలగాని అఖిల్, సర్పంచ్‌లు బుద్దా జగ్గారావు, వనమ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడాలి



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

ఏలూరు టూటౌన్, జనవరి 26: కేంద్ర ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని రైతు, కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలో రైతులు, కార్మికులు టూవీలర్, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పలువురు రైతు, కార్మిక నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ప్రధాని మోదీ లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా రైతులను మోసగించారన్నారు. వ్యవసాయ సంక్షోభంలో కూడుకుపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ధరల గ్యారెంటీ చట్టం తేవాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కార్మికులు, కర్షకుల ఐక్యతతో రానున్న ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఎ.రవి, శ్రీనివాస్, సోమశేఖర్, బండి వెంకటేశ్వరరావు, ప్రసాద్, బద్దా వెంకట్రావు, కృష్ణమాచార్యులు, తదితరులు నాయకత్వం వహించారు.

మూడో రోజు సెర్ప్ ఉద్యోగుల ఆందోళన



విగ్రహాలకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

ఏలూరు కలెక్టరేట్, జనవరి 26: సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరాన్ని సెర్ప్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ వి.బాపూజీ, కోకన్వీనర్ సీహెచ్.సుబ్బారావు ప్రారంభించారు. ఉద్యోగం క్రమబద్ధీకరించి పేస్కేల్ అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని, విధిలేక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. జడ్పీ కార్యాలయ ఆవరణలో జాతీయ నాయకుల విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు.

మద్ది ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలిగా సరిత

జంగారెడ్డిగూడెం, జనవరి 26 : గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలిగా కీసరి సరితను ఎన్నుకున్నారు. మండలి సభ్యులుగా ఎంపికైన కీసరి సరిత, దండు వెంకట కృష్ణంరాజు, మళ్లీడి మోహనకృష్ణ, మానికల బ్రహ్మానందరావు, నూజివేటి ఏడుకొండలు, పరపతి భాగ్యలక్ష్మి, పాములపర్తి యువరాణి, బల్లే నాగలక్ష్మి, జెట్టి దుర్గమ్మ నియమితులయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, కర్పూరం రవితో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సభ్యులంతా ధర్మకర్తల మండలి అధ్యక్షురాలిగా కీసరి సరితను ఎన్నుకున్నారు.

ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారోత్సవంలో అంబికా కృష్ణ

ఏలూరు టూటౌన్, జనవరి 26: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకర మహోత్సవం గుంటూరులో శుక్రవారం జరిగినట్లు జేఏసీ రాజకీయ సలహాదారు అంబికా కృష్ణ తెలిపారు. ప్రమాణస్వీకారం అనంతరం మహాసభ రాష్ట్ర చైర్మన్ టీజీ వెంకటేశ్‌తో కలసి అంబికాకృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాతినిధ్యం కల్పించి తగినన్ని టిక్కెట్లు ఇవ్వాలని తీర్మానించామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమను గుర్తించిన పార్టీలకే మద్దతు ఇస్తామని తెలిపారు. ముందుగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

పేద విద్యార్థులకు దాతలు సాయం చేయాలి



విద్యార్థులకు చెక్కులు ఇస్తున్న నాగేశ్వరరావు

ఏలూరు టూటౌన్, జనవరి 26: పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని మానవత స్వచ్ఛంద సంస్థ విద్యానిధి చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సాహిత్య మండలి కళావేదికలో మానవత స్వచ్ఛంద సంస్థ కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. పేద విద్యార్థులకు రూ.5 నుంచి 25వేల వరకు ఆర్థిక సాయం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు వెంకటరత్నం, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కృష్ణకుమారిని ఘనంగా సన్మానించారు. కేవీవీ సత్యనారాయణ, కృష్ణా రావు మాస్టారు, నేతర అజయ్‌బాబు, రత్నాకరరావు, ఎ.సుబ్రహ్మణ్యం, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

మానవతకు రూ. 50 వేలు విరాళం

చింతలపూడి, జనవరి 26: మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు స్థానికుడు చిట్లూరి ప్రసాద గుప్త తన సోదరుడు నాగేశ్వరరావు ద్వారా సంస్థ రూ. 50 వేల విరాళం శుక్రవారం అందచేశారు. సేవా కార్యక్రమాలకు దాతల చేయూత అవసరమని అధ్యక్షులు అప్పారావు అన్నారు. కె.చిన్నారావు, డాక్టర్ సత్యనారాయణ, రాజారావు, విశ్వేశ్వరరావు, పలువురు పాల్గొన్నారు.

పేద వృద్ధులను ఆదుకోవాలి

కొయ్యలగూడెం, జనవరి 26: వృద్ధులను ఆదుకోవడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముడియం సూర్యచంద్రం కోరారు. వృద్ధాశ్రమంలో శుక్రవారం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. రోటరి క్లబ్ ఆశ్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ ఆశ్రమానికి ప్రతీ ఒక్కరు తోడ్పాటునందించాలని ఆయన కోరారు.

రోడ్డుపై గోతులు పూడ్చిన గిరిజన యువకులు



గోతులు పూడుస్తున్న యువకులు

చింతలపూడి, జనవరి 26: పట్టణంలోని నాగిరెడ్డిగూడెం గిరిజన ప్రాంతం. అందరూ లంబాడీలు నివసిస్తుంటారు. తారు రోడ్డు గోతులు పడి అధ్వానంగా మారింది. వాహనదారులు చుట్టూ దూరమైనా ఎనిమిది కిలోమీటర్లు ప్రయాణిస్తున్నారు. గ్రామానికి చెందిన టీడీపీ యువకులు కొందరు సుమారు పది ట్రాక్టర్ల మట్టిని గోతుల్లో పోసి దారి ఏర్పరచుకున్నారు. బాణావతు ఉమాశంకర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు రోడ్లు వేయడంలేదు. గణతంత్ర దినోత్సవం రోజున మరికొందరు యువకులను కలుపుకుని గోతులు పూడ్చుకున్నామని తెలిపారు.

అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

జంగారెడ్డిగూడెం, జనవరి 26: దామోదర సంజీవయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ యర్రా అప్పారావు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబు శుక్రవారం ఆవిష్కరించారు. విగ్రహదాత ఆకుల రామచంద్రరావు మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బోడపాటి వెంకటేశ్వరావు, సిటీ కేబుల్ ఎండి పాలపర్తి శ్రీనివాసరావు, నేట్రు సుబ్బలక్ష్మి, అచ్యుత శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి ఆంజనేయులు, చిటికెల అచ్యుతరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాండ్ర పాపారాయుడు వర్ధంతి

జంగారెడ్డిగూడెం, జనవరి 26: తాండ్ర పాపారాయుడు బొబ్బిలి యుద్ధంలో వీరోచిత పోరాటం చేశారని నూకాలమ్మ వెలమ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సత్యనారాయణ(పండు) అన్నారు. వెలమ సంక్షేమ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో తాండ్ర పాపారాయుడు వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. తాండ్ర పాపారాయుడు విగ్రహానికి రాజాన సత్యనారాయణ గజమాల వేసి నివాళులర్పించారు.

చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారంపై హర్షం

జంగారెడ్డిగూడెం, జనవరి 26: మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంపై పట్టణంలో చిరంజీవి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. చిరంజీవి యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మద్దాల ప్రసాద్, చింతల నాని, ఉక్కుర్తి సీతారాం, వలవల తాతాజీ మాట్లాడుతూ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డును ప్రకటించడం ఆనందాన్ని కలిగించిందన్నారు. బుద్దాల నాగు, వర్రే దుర్గారావు, దొండపాటి పుల్లారావు, కొల్లేపర నారాయణ, పెదవేగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

● చింతలపూడి: చిరంజీవికి పద్మవిభూషణ్ ప్రకటించడంపై టి.నాగ విజయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన పద్మ విభూషణ్ పురస్కారం అందుకోవడం అభిమానులకు పండుగేనన్నారు. కొప్పెర్ల నాగరాజు, సీహెచ్.రమేష్, సూర్య, ఏసుబాబు, ఏజీఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 26: ఏలూరు క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కిలారు ప్రభాకరరావు, కార్యదర్శులుగా కొమ్మిన రామకృష్ణ, ఏబీవీఎస్.రాంప్రసాద్, సభ్యులుగా కాకర్ల శివరావు, కండెపు బాబూరావు, ఘంటా అరుణ్‌కుమార్, గుత్తా వెంకటేశ్వరరావు, వేగుంట నాగేంద్రరావు, చలసాని శ్రీధర్, చక్కా రాజారావు, కటకంశెట్టి విభీషణరావు, ఉడా దుర్గా రాంప్రసాద్ ఎన్నికయ్యారు. పలువురు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

ఓటరు దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 26: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో శనివారపుపేట జడ్పీ హైస్కూలు విద్యార్థులు పలువురు బహుమతులు గెలుచుకున్నారని హెచ్ఎం ప్రకాష్‌రావు శుక్రవారం తెలిపారు. చిత్రలేఖనంలో సీహెచ్.యతిక్ రమి ద్వితీయ, వక్తృత్వంలో లక్ష్మీపూజ ప్రథమ బహుమతిని గెలుచుకున్నారని వివరించారు. వారికి కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ సర్టిఫికెట్‌లు, జ్ఞాపికలను అందజేశారన్నారు. విజేతలను స్కూలు డ్రాయింగ్ టీచరు ఎం.డీ.ఇర్షాద్ అహ్మద్, టీచర్లు జయసుధ, రాజ్‌కుమార్ తదితరులు అభినందించారు.

కథోలిక పీఠంలో గణతంత్ర వేడుకలు

ఏలూరు టూటౌన్, జనవరి 26: ప్రేమ, శాంతితో జీవించాలని ఏలూరు కథోలిక పీఠాధిపతి జయరావు పొలిమేర అన్నారు. నవాబుపేటలో బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు మత్తేబాబి అధ్యక్షతన గణతంత్ర వేడుకలు నిర్వహించారు. బిషప్ జయరావు జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మత్తేకుమార్, శాంతి, ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి బిషప్ జయరావు నివాళులర్పించారు.





అవార్డు అందుకున్న పెదవేగి సర్వేయర్ మూర్తి, వేలేరుపాడు డాక్టర్ అగద, కె.కోట ఆర్ఐ సారథి, పెదపాడు ఎలక్ట్రికల్ ఏఈ రాంబాబు

ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు పురస్కారం

వేలేరుపాడు, జనవరి 26: గణతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రసన్నవెంకటేశ్ ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వేలేరుపాడు పీహెచ్‌సీ వైద్యాధికారిని కె.అగద, సీహెచ్‌వో సుధారాణి, స్టాఫ్ నర్సు సావిత్రి కలెక్టర్ నుంచి శుక్రవారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

● పెదవేగి: తహసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ వీవీకేఎస్ మూర్తి కలెక్టర్ నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

● ఏలూరు టూటౌన్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలందించిన అడుసుమిల్లి నిర్మల, ఎ.వెంకట సుబ్రహ్మణ్యం కలెక్టర్ నుంచి సేవా రత్న అవార్డు అందుకున్నారు. ఏలూరు మున్సిపల్ ఉద్యోగులకు అవార్డులు దక్కాయి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఎన్ఎల్ఎస్ భాస్కరరావు, డిప్యూటీ కమిషనర్ ఎస్.రాధ, ప్రాజెక్టు అధికారి ఎంవీఎస్‌కే కృష్ణమూర్తి, ఏసీపీ ఎం.తిరుపతిరావు, ఆర్ఐ గాంధీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, ఆర్‌వో సుబ్బారావు కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ నుంచి పుస్కారాలు అందుకున్నారు.

● కుక్కునూరు: తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

● టి.నరసాపురం: మండల ఉద్యాన అధికారి జి.లక్ష్మి కలెక్టర్ నుంచి ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. ఆయను పలువురు అభినందించారు. అవార్డుతో మరింత బాధ్యతతో పనిచేస్తానన్నారు.

● కామవరపుకోట: తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కేవీఎల్.సారథి, సాగిపాడు వీఆర్వో కంచర్ల వెంకన్నబాబు ఆర్డీవో కె.అద్దయ్య ద్వారా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. తహసీల్దార్ డీవీ.సత్యనారాయణ, డీటీ శేషగిరి, తదితరులు వారిని అభినందించారు.

● పెదపాడు: విశాఖలో జరిగిన కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ నుంచి ఏఈ వై.రాంబాబు పురస్కారం అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా తహసీల్దారు విజయకుమార్, ఏవో ప్రదీప్‌కుమార్, పశు వైద్యాధికారి సంధ్య కలెక్టర్ నుంచి అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారికి ఆయా శాఖల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.







నూజివీడులో సబ్ కలెక్టర్ రాజేంద్రన్, 15వ అదనపు జిల్లా న్యాయాధికారి నాగశైలజ, టీడీపీ కార్యాలయంలో ముద్దరబోయిన పతాకావిష్కరణలు.. కైకలూరులో న్యాయవాదుల పతాకావిష్కరణ.. కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో పతాకావిష్కరణ

ఉప్పొంగిన దేశభక్తి

» భారత్‌ను అభివృద్ధి దేశంగా నిలపాలన్న సబ్ కలెక్టర్ » వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు » ఘనంగా గణతంత్ర వేడుకలు

నూజివీడు, జనవరి 26: 2047 నాటికల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేశారు. నూజివీడు కోర్టుహాల్ ప్రాంగణంలో 15వ అదనపు జిల్లా న్యాయాధికారి నాగశైలజ పతాకావిష్కరణ గావించగా పలువురు న్యాయాధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో ఇ.అశోక్‌కుమార్ గౌడ్, నూజివీడు రూరల్, అర్బన్, సీఐ కార్యాలయాల్లో సీఐలు సురేష్‌కుమార్, మూర్తి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, నూజివీడు ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్, ఎమ్మార్ అప్పారావు కాలేజీఫర్ పీజీ స్టడీస్‌లో ప్రిన్సిపాల్ ఎం.వి బసవేశ్వరరావు, నూజివీడు హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, తహసీల్దార్ డి.ఎస్ యల్లారావు, ఎంపీడీవో విజయ్‌కుమార్ తమ కార్యాలయాల్లో పతాకావిష్కరణలు గావించారు.

నూజివీడు టౌన్: ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు టీడీపీ కార్యాలయంలో ఆయన గణతంత్ర వేడుకలు నిర్వహించారు. నూజివీడు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్, కార్యదర్శి పల్లి నాగరాజు, లీగల్ సెల్ నాయకులు వాకా రాజ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు ముసునూరు రాజా, పట్టణ మాజీ అధ్యక్షుడు గోపిశెట్టి కుమార్, దాసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: బూరుగ్గూడెం పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మండల పరిషత్‌లో ఎంపీడీవో దుర్గాప్రసాద్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రంగారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై స్వామి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో బ్రహ్మచారి, బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు గడ్డం సంజీవరెడ్డి, వికాస్ స్కూల్‌లో సర్పంచ్ దామెర ఉష ప్రసాద్‌బాబు, జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం కృష్ణయ్య, చనుబండ, పోలవరం హైస్కూల్‌లో హెచ్‌ఎంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చాట్రాయి పోలీస్‌స్టేషన్‌లో జరిగిన వేడుకల్లో కానిస్టేబుల్ కుమారుడు పోలీస్ దుస్తుల్లో అలరించాడు. ఎంపీపీ లంకా నిర్మల, పీఏసీఎస్ అధ్యక్షుడు దామెర బుచ్చిబాబు, చెలికాని బాబ్జీ, ఈవోపీఆర్డీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోళ్ళ అనూష, మండల పరిషత్ అధికారి శంకర్‌రావు, ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చంటిబాబు, వేద పాఠశాలలో సూరి శర్మ, జడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం టి.పుష్పలత, జాతీయ జెండాను ఆవిష్కరించి పిల్లలకు మిఠాయిలు పంచారు.

ముసునూరు: తహసీల్దార్ దాసరి సుధ, ఎంపీడీవో జి.రాణి, ఎంఈవో సుబ్బారావు, ఏవో ఎస్.మధుమోహన్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై నాగభూషణరావు, ముసునూరు, రమణక్కపేట పీహెచ్‌సీల్లో వైద్యులు డాక్టర్ షకీనా ఇవాంజలి, డాక్టర్ కరీముల్లా, ఉపాధి కార్యాలయంలో ఏపీవో రోజ్‌లీల, వెలుగు కార్యాలయంలో అకౌంటెంట్ నాగలక్ష్మి, గ్రామ సచివాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. భారతీయ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థులు భరతమాత, సమరయోధుల వేషధారణలతో అలరించారు. గోపవరంశాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సునీల్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ దుర్గాభవానీ వెంకట్రావు, జడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజా, ఎంపీటీసీలు లక్ష్మి, నాగమంజుల శ్రీనివాసరావు, పుష్పావతి శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సూపరింటెండెంట్ కె.సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని కైకలూరు సీనియర్ సివిల్ న్యాయాధికారి వీవీఎస్ వెంకటలక్ష్మి, జూనియర్ సివిల్ న్యాయాధికారి బి.కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కైకలూరు న్యాయస్థానాల సముదాయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.మురళీకృష్ణ జెండాలను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి.

ముదినేపల్లి: ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.మల్లీశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం, మండల విద్యాధికారి, వెలుగు కార్యాలయంలో వేడుకలు జరిగాయి. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వెంకట్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముదినేపల్లిలో జరిగిన వేడుకల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు, పీసీసీ సభ్యుడు మంగినేని బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. జనసేన కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు వీరంకి వెంకటేశ్వరరావు జెండా ఎగురవేశారు. ముదినేపల్లి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాస్ జెండా ఎగురవేయగా, సర్పంచ్ కైకమ్మ పాల్గొన్నారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శావా బాబూరావు ఆధ్వర్యంలో ముదినేపల్లి దళిత సంఘాల కార్యాలయంలో వేడుకలు జరిగాయి.

ముదినేపల్లి రూరల్: శ్రీహరిపురం సచివాలయంలో సర్పంచ్ విశ్వేశ్వరరావు జెండా వందనం చేశారు. పెదపాలపర్రు కోడూరు, వాడవల్లి, చిగురుకోట, వైవాక, దేవపూడి, సింగరాయపాలెం, గురజ గ్రామాల్లో వేడుకలు జరిగాయి.

కలిదిండి: కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశిక వంశీ జాతీయ జెండాను ఆవిష్కరించగా డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీం, ఆర్ఐ విజయలక్ష్మి, వీఆర్వోలు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దినతేజ్ పతాకాన్ని ఆవిష్కరించగా ఎంపీపీ ఉమామహేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి, ఎంపీటీసీలు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రియకుమార్ పతాకాన్ని ఆవిష్కరించగా, ఏఎస్ఐ కుమార్ పాల్గొన్నారు. తన కార్యాలయంలో ఎంఈవో ప్రభాకర్ బాబు పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పతాకాలను ఆవిష్కరించారు.

మండవల్లి: గాంధీ ఆశ్రమం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటరమణ జాతీయ జెండా ఎగురవేసి నివాళులర్పించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గప్రసాద్, మండవల్లి సర్పంచ్ మెండా ఝాన్సీ, ఏఎంసీ మాజీచైర్మన్ గుమ్మడి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజకుమార్, మండవల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మన బోయినబోయిన గోకర్ణయాదవ్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు.





ఏలూరులో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న చాట్రాయి ఏఎస్ఐ గజపతిరావు, ఆగిరిపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, జేసీ లావణ్యవేణి నుంచి ముసునూరు డిజిటల్ అసిస్టెంట్ దివ్య

ఉత్తమ సేవలకు అవార్డులు



ముదినేపల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు అవార్డు ఇస్తున్న కలెక్టర్



అవార్డు అందుకుంటున్న దేవదాయశాఖ ఈఓ శ్రీనివాసరావు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మండవల్లి హౌసింగ్ ఏఈ సూర్యనారాయణరాజు

ఆగిరిపల్లి, జనవరి 26: ఆగిరిపల్లి పంచాయతీ కార్యదర్శి బొల్లినేని ప్రసాద్ ఉత్తమ అధికారిగా ఏలూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న పవన్‌కుమార్, వట్టిగుడిపాడు వీఆర్వో ప్రవీణ్‌కుమార్ ప్రశంసాపత్రం అందజేశారు. ఆర్ఐ నవీన్ కుమార్‌కు నూజివీడు సబ్ కలెక్టర్ పశంసాపత్రం అందజేశారు.

చాట్రాయి: ఏలూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ చేతుల మీదుగా చాట్రాయి ఏఎస్ఐ గజపతిరావు అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న గజపతిరావును ఎస్ఐ కేసీహెచ్ స్వామి, పోలీస్ సిబ్బంది అభినందించారు.

ముదినేపల్లి/కలిదిండి: ఏలూరు జిల్లా స్థాయిలో ఉత్తమ తహసీల్దార్ అవార్డును ముదినేపల్లి తహసీల్దార్ కె.శ్రీనివాస్ అందుకున్నారు. శుక్రవారం ఏలూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. శ్రీహరిపురం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ పి.సురేష్‌కు ఉత్తమ డిజిటల్ అవార్డును కలెక్టర్ అందజేశారు. ముదినేపల్లి మండలంలోని పలు గ్రూపు ఆలయాల ఈవో సింగనపల్లి శ్రీనివాసరావుకు దేవదాయ ధర్మదాయ శాఖ జిల్లా స్థాయిలో ఉత్తమ కార్యనిర్వహణాధికారి అవార్డు లభించింది. ఏలూరులో కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. గ్రూపు దేవాలయాల ఇటగా ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, కైకలూరు, కృష్ణా జిల్లాలోని కృత్తివెన్ను, బంటుమిల్లి, గుడివాడ మండలాల్లోని 22 దేవాలయాలకు అదనపు బాధ్యతలను నిర్వహిస్తూ దేవదాయశాఖ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన శ్రీనివాసరావుకు జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారి అవార్డు లభించింది. ఆయనను ఎమ్మెల్యే డీఎన్నార్ తదితరులు అభినందించారు.

మండవల్లి: మండవల్లి గృహ నిర్మాణశాఖ ఏఈగా పనిచేస్తున్న సూర్యనారాయణరాజుకు ఉత్తమ అవార్డు దక్కింది. శుక్రవారం ఏలూరులో జరిగిన వేడుకల్లో కలెక్టర్ వెంకటేష్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. సూర్యనారాయణరాజును పలువురు అభినందించారు.

ముసునూరు: రమణక్కపేట సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ డి.దివ్య, వీఆర్వో రవికాంత్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

నేడు మాదిగల మేలుకొలుపు సభ

ముదినేపల్లి, జనవరి 26: ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ముదినేపల్లిలోని పూర్ణిమా థియేటర్ సమీపంలో మాదిగల మేలుకొలుపు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సమితి మండల కన్వీనర్ పి. ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం ఆవిష్కరించి మాదిగ సామాజిక వర్గీయులంతా సభకు తరలిరావాలని కోరారు.

29న మండల సర్వసభ్య సమావేశం

ముసునూరు, జనవరి 26: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న ఎంపీపీ కొండా దుర్గాభవానీ వెంకట్రావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో జి.రాణి తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె కోరారు.

టిక్కెట్టు ఎవరికిచ్చినా గెలిపిస్తాం: జనసేన



కైకలూరు, జనవరి 26: కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్టును పొత్తుల్లో ఏ పార్టీకి టిక్కెట్టు ఇచ్చినా సమష్టి కృషితో అభ్యర్థిని గెలిపిస్తామని జనసేన నాయ కులు కొల్లి వరప్రసాద్, తోట లక్ష్మి అన్నారు. శుక్రవారం కైకలూరు జనసేన కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ నామమాత్రంగా కార్యక్రమాలు నిర్వహించి తానే పార్టీని పోషిస్తున్నట్లు పార్టీలోని ఒక వ్యక్తి మాట్లాడుతున్నారని అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఏ కార్యక్రమంలో చేసినా బీజేపీ, టీడీపీ, జనసేన కలిపి చేస్తాయని స్పష్టం చేశారు. సెంట్రల్ ఆంధ్రా ఎన్నికల నిర్వహణ కో-కన్వీనర్‌గా నియమితులైన కలిదిండికి చెందిన నల్లగోపుల చలపతిని సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షులు మమ్మిడి నాగమల్లేశ్వరరావు, బోయిన రాజేష్, కైకలూరు మండలపార్టీ ఉపాధ్యక్షులు శొంఠి రాజేశ్వరీ, ప్రధాన కార్యదర్శి నాగనబోయిన పవన్‌కుమార్, పార్టీ నాయకులు కడిమి శివ, చెన్నంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల సాయి, షైగాపాలు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో జనసేన కార్యాలయం ప్రారంభం

నూజివీడు టౌన్, జనవరి 26: నూజివీడులో జనసేన పార్టీ కార్యాలయాన్ని టీడీపీ నూజివీడు ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, జనసేన నూజివీడు సమన్వయకర్త బర్మా ఫణిబాబు ప్రారంభించారు. జనసేన కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు.

చిరంజీవికి మాగంటి అభినందన



కైకలూరు, జనవరి 26: సినీ హీరో చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడం పట్ల మాజీ ఎంపీ మాగంటి బాబు శుక్రవారం హైదరాబాదులో చిరంజీవి ఇంటికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ సినీ పరిశ్రమలో దిగ్గజమైన హీరోగా పేరొందిన చిరంజీవిని పద్మవిభూషణ్ పురస్కారం వరించడం శుభపరిణామమన్నారు. ఇది ఆయన కృషి, పట్టుదల, సేవా తత్వానికి నిదర్శనమన్నారు.

దళిత సందేశ యాత్రలో టీడీపీ దుప్పట్ల వితరణ



కలిదిండి, జనవరి 26 : వెంకటాపురం దళితవాడలో శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో దళిత సందేశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తేరా రమేష్ మండల అధ్యక్షుడు కురేళ్ల ఏడుకొండలు, టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బట్టు లీలా కనకదుర్గ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి వితరణ

చాట్రాయి, జనవరి 26: చాట్రాయి జడ్పీ హైస్కూల్‌లో హాజరులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, ఎన్నారై కనమతరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి శుక్రవారం రూ. 35 వేలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. దాత తండ్రి ముత్తారెడ్డి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

రత్నం చారిటబుల్ ట్రస్ట్ వితరణ



కైకలూరు, జనవరి 26: పేదలకు రత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో కైకలూరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, పలు గ్రామాల్లో పేదలకు పండ్లు, దుప్పట్లును అందజేశారు. పేదలను ఆదుకోవాలన్న లక్ష్యంతో ట్రస్ట్ ఏర్పాటు చేసినట్టు ట్రస్ట్ అధ్యక్షుడు దెయ్యాల రత్నబాబు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు స్టీఫెన్, కె ప్రభుకుమార్, ఎన్. మురళీ, బి. రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ భవనం ప్రారంభం

చాట్రాయి, జనవరి 26: చాట్రాయిలో ఆధునీకరించిన మండల విద్యాశాఖ భవనాన్ని రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఉపాధ్యాయులే ఐక్యంగా భవనాన్ని అభివృద్ధి చేసుకోవటం అభినందనీయమన్నారు. ఎంపీపీ లంకా నిర్మల, ఎంపీడీవో దుర్గాప్రసాద్, ఎంఈవో బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

నేచురల్ గ్యాస్‌పై ప్రజల్లో అవగాహన

ఆగిరిపల్లి, జనవరి 26: ఆగిరిపల్లిలో మెగా గ్యాస్ ఆధ్వర్యంలో గ్యాస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్ సుధాకర్ మాట్లాడుతూ ఆగిరిపల్లిలో నాచురల్ గ్యాస్‌పై ప్రజల్లో అవగాహన కోసం ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ఇతర సంప్రదాయ ఇంధనంతో పోలిస్తే ఇది చవకని పేలుడు అవకాశాలు ఉండవని ప్రాజెక్ట్ మేనేజరు రవికిరణ్ అన్నారు.



భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వెంకటేశ్వరరాజు

అన్ని వర్గాలను అంధకారంలోకి నెట్టిన జగన్

మండవల్లి, జనవరి 26: అసత్య హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ అన్నివర్గాల ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని టీడీపీ నాయకుడు పెన్మెత్స వెంకటేశ్వరరాజు అన్నారు. శుక్రవారం మండవల్లి మండలం గన్నవరంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి గ్యారెంటీ పత్రాలను అందజేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి కూనపురెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సాగు భూములకు వెంటనే పట్టాలివ్వాలి

నూజివీడు టౌన్, జనవరి 26: ప్రభుత్వ భూములు సాగుచేస్తున్న పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ నూజివీడు అమర్‌భవన్‌లో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో సాగుదారుల సమావేశం నిర్వహించారు. అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పీఎస్ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూజివీడు రెవెన్యూ డివిజన్ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ బంజరు భూమి 1967 అటవీ చట్టం సెక్షన్ 4 నోటిఫికేషన్ కింద ఉందని, సాగుదారులకు పట్టాలు ఇవ్వకుండా అటవీశాఖ మోకాల అడ్డుతోందన్నారు. అటవీశాఖ రంగంలోకి దిగడానికి ముందే ఈ భూములన్ని బంజరు భూములుగా రికార్డుల్లో నమోదై ఉందని, ఈ భూములను సాగుచేస్తున్న వారి నుంచి 1905 భూ ఆక్రమణ చట్టం కింద ప్రభుత్వం మెమో ఛార్జెస్ వసూలు చేసిందన్నారు. ఈ రికార్డులన్ని సాగుదారుల వద్ద ఉన్నాయని, మరి అవి అటవీభూములు ఎలా అవుతాయని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ అటవీ శాఖల మధ్య సరిహద్దు వివాదం వల్ల వందలాది ఎకరాల భూమి ఎటూ తేలకుండా పోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వేలో రైతులకు నోటీసులు, సమాచారం ఇవ్వకుండా భూములను నిర్ధారించడంతో తమ అభ్యంతరాలను తెలియచేసే అవకాశం కూడా రైతులకు ఉండటం లేదని, తక్షణం సాగుదారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన ప్రతిఫలాన్ని ప్రభుత్వాలు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. కిసాన్ మహాసభ కార్యదర్శి డి.హరినాథ్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.పుల్లారావు, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.అరుణ తదితరులు ప్రసంగించగా రమణక్కపేట, చిత్తపూరు, కోటపాడు, మర్రిబంధం తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాట్రేనిపాడు వీఆర్వోకు ప్రశంసాపత్రం



ముసునూరు, జనవరి 26: కాట్రేనిపాడు గ్రామ రెవెన్యూ అధికారి మణీంద్రరావు నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.




ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కామినేని

అప్పుల ఊబిలో రాష్ట్రం: కామినేని

కలిదిండి, జనవరి 26: వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం పోతుమర్రు, కొండూరుల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రాగా చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, నాయకులు వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, నున్న రమాదేవి, తాడినాడ బాబు, అంద్రాజు శ్రీనివాస్, కురేళ్ల ఏడుకొండలు, తేరా రమేష్, బలరామరాజు, జనసేన నాయకులు నల్లగోపుల చలపతిరావు, కొల్లి బాబీ పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఓటర్ల జాబితా



కలిదిండి, జనవరి 26 : తప్పుల్లేని ఓటర్ల జాబితా అందించాలని ఎన్నికల సంఘం చెప్పినా తుది జాబితాలోను తప్పులు కనిపిస్తున్నాయి. మృతి చెందిన వారి ఓట్లు పలు గ్రామాల్లో చలామణి అవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. పేట కలిదిండికి చెందిన దొంతుబోయిన మహాలక్ష్మి పదేళ్ల క్రితం చనిపోయింది. తుది జాబితాలో 192వ పోలింగ్ కేంద్రంలో వరుస సంఖ్య 325లో ఆమెకు ఓటు ఉంది.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర సదస్సులు



నూజివీడు టౌన్, జనవరి 26: నూజివీడు మండలం రామన్నగూడెం, కొత్తూరు తండా, ఓగిరాల తండా గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర శుక్రవారం నిర్వహించారు. గృహ నిర్మాణశాఖ అధికారి సీహెచ్ వెంకటేశ్వరరావు, నోడల్ అధికారిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆయా గ్రామాల్లో నిర్వహించిన పనులను, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు వివరించారు. బీజేపీ నాయకులు ఆముదాల ఇస్సాకు, గోగినేని శ్రీనివాసకుమార్ అప్పారావు, లావు కుటుంబరావు, అనమాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విశ్వకర్మ పథకం దరఖాస్తులను స్వీకరించారు.

మండవల్లి: మండవల్లి మండలం లోకుమూడి, కొవ్వాడలంక గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. బీజేపీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, మండల ఏవో శ్రీనివాసరావు, కొవ్వాడలంక సర్పంచ్ జయమంగళ తిరుపతి వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఎం. కొండలు, పీహెచ్‌సీ డాక్టర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, మత్స్యశాఖ సిబ్బంది, సచివాలయం ఇంజనీర్ సిబ్బంది, బీజేపీ మండల అధ్యక్షులు సమయం ఏసు బాబు పాల్గొన్నారు. కేంద్రం చేపట్టిన సంక్షేమ పథకాలను పలువురు నాయకులు వివరించారు. కేంద్ర సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండవల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఏసుబాబు కోరారు.

ఆలయ నిర్మాణానికి చిన్నం విరాళం



నూజివీడు టౌన్, జనవరి 26: ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయానికి నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య 2.01లక్షల విరాళాన్ని దేవాలయ కమిటీ ప్రతినిధులకు అందించారు. శుక్రవారం నూజివీడు పట్టణం రాజీవ్‌సర్కిల్ వద్ద తన ఎన్నికల కార్యాలయాన్ని మాజీ రామకోటయ్య ప్రారంభించారు. అనంతరం తనను కలసిన ఆలయ కమిటీ సభ్యులకు రామకోటయ్య విరాళాన్ని అందించారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రామకోటయ్యకు మొర్సపూడి గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు వల్లూరి కేజియ, జీవరాజు మద్దతు తెలిపారు.

బీజేపీ నూతన కార్యవర్గం



నూజివీడు టౌన్, జనవరి 26: నూజివీడు పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బోను అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులుగా రామపాటి లీలాజ్యోతి, వీరాటి బాలు, కొలుసు సత్యనారాయణ, రాజాప్రసాద్, శివరామ్‌ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రెడ్డిమురళీ మోహన్, కార్యదర్శులుగా దూసరి సత్యనారాయణ, జొన్నలగడ్డ అశోక్‌తో పాటు మరో ఐదుగుర్ని ఎన్నుకున్నారు. యువమోర్చా అధ్యక్షుడిగా దద్దనాల రవికిషోర్ ఎన్నికయ్యారు. నియోజకవర్గ కన్వీనర్ రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు శివరాజు వసుంధరాదేవి, ట్రెజరర్ మాటూరి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ నాయకులకు సన్మానం



ముసునూరు, జనవరి 26: అంగన్‌వాడీల నిరవధిక సమ్మెను విజయవంతంగా నడిపించిన యూనియన్ నాయకులను అంగన్‌వాడీలు శుక్రవారం చింతలవల్లిలో ఘనంగా సన్మానించారు. జిల్లా అంగన్‌వాడీ గౌరవాధ్యక్షులు విజయలక్ష్మి, నియోజకవర్గ కార్యదర్శి పి.రాజకుమారి, మండల యూనియన్ నాయకులు విద్యావతి, దుర్గా, శ్యామల, భార్గవిలను సన్మానించారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల మండల కమిటీ ఏర్పాటు

ముదినేపల్లి, జనవరి 26 : అంగన్‌వాడీ ఉద్యోగుల ముదినేపల్లి మండల సీఐటీయూ అనుబంధ కమిటీ ఏర్పడింది. అధ్యక్షురాలిగా సూరపనేని అరుణ కుమారి, ఉపాధ్యక్షులుగా బండి పద్మ, మునుపూడి కమల, ప్రధాన కార్యదర్శిగా పంతగాని అనూష, సంయుక్త కార్యదర్శులుగా సొంగా మణి, గూట్ల రిబ్కా, కోశాధికారిగా భూపతి గంగా భవాని, మరో ఆరుగురు సభ్యులు నియమితులయ్యారు. సీఐటీయూ ఏలూరు జిల్లా కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పడింది. అనంతరం అంగన్‌వాడీ ఉద్యోగులు విజయోత్సవం జరుపుకున్నారు.